క్లుప్తంగా

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రెక్టార్ రమణ

బాలాజీచెరువు: ప్రస్తుతకాలంలో అనేక సమస్యలు, ఒత్తిళ్లకు గురౌతున్న నేపథ్యంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో విమెన్ ఎంపవర్‌మెంట్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెక్టార్ రమణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, సంపద ఎంత ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే వృథాయే అన్నారు. శిబిరంలో భాగంగా టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది ఆర్థోపెడిక్, గైనిక్, అంకాలజీ, జనరల్ మెడిసిన్, అప్తాల్మిక్స్ ఈసీజీ, పీఏపీ స్మియర్ వంటి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. రిజిస్ట్రార్ సుమలత, ఐఎస్‌టీ డైరెక్టర్ గోపాలకృష్ణ, ప్రొఫెసర్ దీక్షితులు, స్వరూపారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేస్తున్న సర్పంచ్ ఆశాజ్యోతి, మాజీ సర్పంచ్ తాతీలు

కరప: స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లను సర్పంచ్ సాదే ఆశాజ్యోతి అందజేశారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు వినతి మేరకు కాకినాడ ఆచార్య జూనియర్ కళాశాల యాజమాన్యం సమకూర్చిన ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు 244 మందికి అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు సాదే లోహిదాస్, కె.వీర్రాజు, ఇన్‌చార్జి హెచ్ఎం బి.స్వర్ణరాణి, క్లాస్ టీచర్ టేకుమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పృథ్వీరాజ్‌కు జాతీయ అవార్డు



పృథ్వీరాజ్‌కు అవార్డు అందజేస్తున్న కిరణ్‌బేడీ

కాకినాడ లీగల్: మహిళా సాధికారిత కోసం చేసిన కృషికి గాను కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది టి.పృథ్వీరాజుకు జాతీయ పురస్కారం లభించింది. 'షిఫ్రైడ్-2024' జాతీయ అవార్డుల కార్యక్రమం విశాఖలో నిర్వహించగా భారతదేశ మొదటి మహిళా ఐపీఎస్ అధికారి, మాజీ గవర్నర్ డాక్టర్ కిరణ్‌బేడీ చేతుల మీదుగా టి.పృథ్వీరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు రాజ్యాంగపరమైన హక్కులు, అనేక మహిళా చట్టాలపై వారికి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరుస్తూ వారి అభివృద్ధికి, ఆత్మవిశ్వాసానికి, సాధికారితకు కృషి చేసినందుకు ఈ అవార్డు దక్కింది.

ఉద్యోగ భద్రత కోరుతూ 11న ధర్నా

కాకినాడ సిటీ: గోపాలమిత్రలకు ఉద్యోగభద్రత కల్పించి, కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు గోపాలమిత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజు పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో మాట్లాడారు. నాయకులు చెక్కల రాజ్‌కుమార్, పి అబ్బులు, టి శ్రీనివాస్, బి అప్పలరాజు పాల్గొన్నారు.

శివపూజకు వేళాయె

- రేపు మహాశివరాత్రి
- ముస్తాబైన శివాలయాలు



చినమామిడాడలోని పంచముఖేశ్వరస్వామి



కరపలోని శివాలయానికి విద్యుద్దీపాలతో అలంకరణ

కరప: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆయా ఆలయ కమిటీలు, దేవదాయ శాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కరప శివాలయానికి 300 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ శివాలయంలోని పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు, దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఈఓ కె.తిరుమల రవితేజ బుధవారం విలేకరులకు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామునుంచి శనివారం సాయంత్రం వరకు పూజలు నిర్వహించనున్నట్టు ప్రధాన అర్చకుడు విలపర్తి శ్రీనివాస్ తెలిపారు. వేళంగి గ్రామానికి చెందిన మెర్ల సూర్యమాంబ నేపాల్ తీర్థయాత్రలకు వెళ్లినపుడు అక్కడి పంచముఖ శివలింగాన్ని చూసి అదే రూపంలో కూరాడ శివారు చినమామిడాడలో పంచముఖేశ్వర శివలింగాన్ని ప్రతిష్ఠించారు. శివరాత్రికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు వంశపారంపర్య ధర్మకర్త మెర్ల వీరయ్యచౌదరి తెలిపారు. పెనుగుదురులో 500 ఏళ్లనాటి బాలాత్రిపుర సుందరి సీతేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భైరవభట్ల సుబ్రహ్మణ్యశర్మ, భైరవభట్ల సాయిరాం తెలిపారు. అలాగే పెద్దాపురప్పాడులోని ఉమాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో, వేములవాడలోని భీమేశ్వరాలయంలో, అరట్లకట్టలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక నిర్వహిస్తామని ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులు తెలిపారు.

అయ్యప్పస్వామి ఆలయంలో..

బోట్‌క్లబ్: స్థానిక రిజర్వులైన్ అయ్యప్పస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 8వ తేదీన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పర్సన్ ఇన్‌చార్జి గోపాలకృష్ణ బుధవారం విలేకర్లకు తెలిపారు. శివరాత్రి రోజు 8 గంటలు నుంచి భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాత్రి 10 గంటలకు భక్త బృందంచే భజన, 12 గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతిర్లింగ దర్శనం, స్వామి వారికి అభిషేకం, అర్చన జరుగుతాయన్నారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



పెద్దాపురప్పాడులోని ఉమాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి



నడకుదురు విఘ్నేశ్వరాలయం వద్ద చెరువు మధ్యలో శివుని విగ్రహం

నన్నయ వర్సిటీ అభివృద్ధి పనులకు భూమి పూజ



బాలికల వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న వీసీ పద్మరాజు

కాకినాడ రూరల్: కాకినాడ నగరంలో ప్రశాంత వాతావరణంలో ఉన్నత చదువులు అభ్యసించేందుకు అనువైన నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో మెరుగైన మౌలిక సదుపాయలు కల్పిస్తున్నామని వీసీ ప్రొఫెసరు పద్మరాజు పేర్కొన్నారు. అచ్చంపేట జంక్షన్ వద్ద పీజీ సెంటరులో సుమారు 200 మంది బాలికల వసతి కోసం నిర్మించనున్న వసతి గృహం, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. పీజీ సెంటరు ప్రిన్సిపాల్ ప్రశాంత శ్రీ అధ్యక్షతన జరిగిన రిజిస్ట్రార్ సుధాకర్, ఆర్కిటెక్చర్ బాదం సుందరరావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు నూకరత్నం, వసంత లక్ష్మి, ఏఈ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో ఒక్క ఇల్లైనా కట్టారా?



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

- ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి
- రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

కాకినాడ: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న 2014–19 మధ్య పేదలకు ఒక్క ఇల్లైనా కట్టించారా? అని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రశ్నించారు. స్థానిక జగన్నాథపురంలో 18, 20, 21, 22 డివిజన్లకు సంబంధించి ముస్లిం కమ్యూనిటీహాలు వద్ద, 23, 24, 25, 26 డివిజన్లకు సంబంధించి ముగ్గపేట మెయిన్‌రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమాల్లో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మాజీ మేయర్, వైఎస్సార్ సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న మొత్తం 4,988 మందికి వీటిని అందజేశారు. ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నంతసేపూ ప్రజలను మభ్యపెట్టడమే తప్ప సాధించిన ప్రగతి లేదని మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పొత్తులతో బయటకు వచ్చిన టీడీపీ–జనసేన పార్టీలు ప్రజలను మరోసారి దగా చేసేందుకు వస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇటువంటి దగాకోరు రాజకీయ పార్టీలను ప్రజలను నమ్మొద్దని, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం వల్ల సదరు స్థలంపై మహిళలకు సంపూర్ణ హక్కు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, నగర పాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ హాస్టల్ అభివృద్ధికి తోడ్పాటు

బాలాజీచెరువు సెంటర్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాలేజ్ బాలల వసతిగృహాన్ని అత్యాధునిక హంగులతో తీర్చదిద్దేందుకు తోడ్పాటుని స్తానని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన హాస్టల్ ఆవరణలో నిర్మించిన డైనింగ్‌రూమ్‌ను ప్రారంభించారు. హాస్టల్ అభివృద్ధికి రూ.50 లక్షలు ఎంపీ నిధులు, రూ.45 లక్షల ఎమ్మెల్యే నిధులను ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. ఏఈ పిల్లి రామారావు మాట్లాడుతూ హాస్టల్ అభివృద్ధికి కలెక్టర్ ద్వారా మరో రూ.35 లక్షలు మంజూరైందన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైఎస్సార్ సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, దళిత నాయకులు కామేశ్వరరావు, సిద్ధాంతపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

- మూడు గ్రామాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ



జెడ్ భావారంలో వెంకన్నబాబును దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్: మండలంలోని వలసపాకల గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు బుధవారం ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో కాకినాడ పబ్లిక్ స్కూల్ వద్ద అభివృద్ధి చేసిన పార్కు పనులకు, రూ.20.8 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రూ.20 లక్షలుతో నిర్మించిన యోగా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం సూర్యారావుపేట, వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట గ్రామాల లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, నేమాం సర్పంచ్ రామదేవు చిన్నా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు జంగా గగారిన్, నాయకులు పాలిక నరసింహమూర్తి, గంజా సత్తిబాబు, కరీం బాషా, గొల్లపల్లి జగన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

కరప: మండలం జెడ్.భావారంలో బుధవారం ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన కురసాల కన్నబాబు ఫంక్షన్‌హాలు, రూ.4 లక్షలతో నిర్మించిన మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి షెల్టర్, గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో వెంకన్నబాబు నంది విగ్రహం వద్ద నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వెంకన్నబాబు సంబరంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో మద్దతుగా నిలిచి, మళ్లీ ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యే గెలిపించాలని కన్నబాబు కోరారు. సర్పంచ్ కొత్త నాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే సత్తిబాబు, కొత్త రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభోత్సవాలు

కాకినాడ రూరల్: మండలంలోని తిమ్మాపురంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారని సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తెలియజేశారు. గ్రామంలో నిర్మించిన అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు, పోలీస్ స్టేషన్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభిస్తారని, రేపాక గార్డెన్, మారుతినగర్‌లో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని సర్పంచ్ తెలిపారు. అలాగే నూతనంగా నిర్మించిన పోలీసు స్టేషన్ భవనాన్ని ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు గురువారం ప్రారంభిస్తారని ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. ఎస్పీ సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం





సర్పవరం, పండూరు గ్రామాల్లో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కన్నబాబు తదితరులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ద్వారంపూడి

- ఎమ్మెల్యేలు కురసాల, ద్వారంపూడి
- సర్పవరం, పండూరు, నగరంలోని రేచర్లపేటల్లో పలువురు పార్టీలో చేరిక

కాకినాడ రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. సర్పవరంలో బుధవారం ఆయన సమక్షంలో టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు భారీగా వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ నాయకులు పుల్ల చందు, సర్పంచ్ శీలం నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వివిధ సంఘాల కార్మికులు, పలు పార్టీల కార్యకర్తలు సుమారు 300 మందికి కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పాత, కొత్త కలయికతో వైఎస్సార్ సీపీ పటిష్టంగా ఉందన్నారు. సీఎం జగన్ నాయకత్వంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పరిపాలన సాగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పనిచేస్తున్న సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో శెట్టిబలిజ సామాజిక వర్గ బలమైన నాయకుడు వాసంశెట్టి శ్రీనివాస్, అనుచరులు, అనుసూరి సత్యనారాయణ, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు ఈరుగుల రాజేష్, యండమూరి అప్పారావు, కాపు సామాజిక వర్గ నాయకులు నామా సుబ్రహ్మణం, గోనెల నాగభూషణం మాజీ వార్డు సభ్యులు చక్కా మహాలక్ష్మి, పిల్లి బాలరాజు,మెకానికల్ యూనియన్ సభ్యులు, భవన నిర్మాణ కార్మికులు, భగత్ సింగ్ సంఘం కార్మికుల, ఆటోనగర్ కార్మికులు తదితరులు చేరారు. గ్రామ నాయకుడు పుల్ల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ పాల్గొన్నారు.

పండూరులో..

కాకినాడ రూరల్: మండలంలోని పండూరు గ్రామానికి చెందిన జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సమక్షంలో బుధవారం చేరారు. పండూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు తమ్ములపల్లి చంటిబాబు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నందిపాటి శ్రీను, పల్లయ్య, ధర్మరాజు, సత్తిబాబు తదితరులు నాయకత్వంలో రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయం వద్ద ఈ కార్యక్రమంలో జరిగింది. కాకడ నాగేశ్వరరావు, వీలి వీరభద్రుడు, మందపల్లి అబ్బులు, శీలి బొజ్జయ్య, చాపల సత్యనారాయణ, కొమ్మనపల్లి అబ్రహం, శీలి అబ్బులు, తదితరులు సుమారు వంద మంది చేరడంతో వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

విజయమే లక్ష్యంగా పనిచేయండి : ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: వైఎస్సార్ సీపీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కోరారు. స్థానిక 7వ డివిజన్ రేచర్లపేట ప్రాంతంలో క్రియాశీలకంగా వ్యవహరించే దొర్ల దుర్గ, వాడ్ర నాని, పుంచంగి శ్రీహరి, షేక్ గౌస్, ఎం.శంకర్ సహా దాదాపు 25 మంది పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన సీఎం విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు తొంపల తాతారావు, సిగల మధు, నందకుమార్ ఉన్నారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- ఆర్డీవో కిశోర్
- రాజకీయ పార్టీల ప్రతినిధులకు దిశా నిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కిశోర్

కాకినాడ సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు నియోజకవర్గం ఈఆర్వో, ఆర్డీవో ఇట్ల కిశోర్ తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సామగ్రి పంపిణీని అచ్చంపేట సెంటర్‌లోని ఆదికవి నన్నయ వర్సిటీలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జేఎన్‌టీయూలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి సెక్టార్ అధికారులకు ఎన్నికల విధులకు సంబంధించి శిక్షణ పూర్తి చేశామన్నారు. స్టాటిస్టిక్ సర్వైలెన్స్, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, ఎస్.అప్పారావు, నాగేశ్వరరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు సురేష్, దుర్గాప్రసాద్, ఆర్ఐ మధు పాల్గొన్నారు.

ఐదు రోజుల పోస్టల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ మేళా

కాకినాడ సిటీ: కేబుల్ టీవీ ఆపరేటర్లకు అన్ని ప్రధాన తపాలా కార్యాలయాల్లో గురువారం నుంచి ఐదు రోజుల పాటు పోస్టల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ మేళా నిర్వహిస్తున్నట్లు కేబుల్ కుటుంబ సభ్యులు బండారు కృష్ణమూర్తి తెలిపారు. ఆయన బుధవారం ఏపీ చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ కె సుధీర్‌ను కలిసి పోస్టల్ రిజిస్ట్రేషన్ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించినట్లు తెలిపారు. రెన్యువల్ విషయంలో ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రత్యేక అవకాశం కల్పించాలని కోరామన్నారు. ఐదు రోజుల పాటు ప్రతి ప్రధాన పోస్టు ఆఫీస్‌ల్లో కేబుల్ టీవీ ఆపరేటర్ల పోస్టల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ మేళా ప్రత్యేకంగా నిర్వహిస్తారన్నారు. సుమారు 35 ఏళ్లుగా కేబుల్ టీవీ ఆపరేటర్లుగా జీవనోపాధి పొందుతున్న ఆపరేటర్లను ప్రభుత్వం గుర్తించే ప్రక్రియ మొదలైందని కృష్ణమూర్తి తెలిపారు. పోస్టల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించడంతో పాటు పోస్ట్ ఆఫీస్ బీమా సౌకర్యం తప్పకుండా పొందాలన్నారు. తక్కువ ఖర్చుతో ప్రభుత్వం కల్పించే బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

GENERAL PUBLICATION

... SHRIRAM FINANCE LTD., ... RAMACHANDRAPURAM ...
VANACHERLA GARDANI, Wife of Srinivasarao, R/o. D.No. ..., Godarigunta, Kakinada Town, Kakinada Municipal Corporation Area, Kakinada Urban Mandal, East Godavari District, who agreed to create equitable mortgage ...
SCHEDULE ...
TANTRAVAHI SUBBARAO, ... R.V.S. SUBBARAO, ...
ADVOCATES ...
RAMACHANDRAPURAM

శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయశాఖ - సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండలం.

లైసెన్సు హక్కు టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ భావనారాయణ స్వామివారి దేవస్థానము హక్కు భుక్తములలో గల ఈ దిగువ వివరించిన హక్కులు రెండు అంశములకు గాను శ్రీ స్వామి వారి దేవస్థానము నందు ది. 15-03-2024వ తేది ఉదయం గం.10.00లకు శ్రీ తనిఖీదారు, దేవదాయశాఖ, కాకినాడ వారి సమక్షములో టెండర్-కమ్ - బహిరంగ వేలం నిర్వహించబడును.

వ సెం.	పాట వివరం	ధరావత్తు రూ.	కాలపరిమితి
1.	శ్రీ స్వామి వారి పుష్కరిణి గట్టుపై ఉన్న 35 కొబ్బరి చెట్లు, 80 మామిడి చెట్లు మరియు అరటి చెట్లు ఫలసాయం అనుభవించు హక్కు నిమిత్తం	రూ. 10,000/-	అప్పగించిన తేది నుండి 3 సం॥ముల వరకు 2వ సం॥ము. హెచ్చుపాటపై 10% పెంపుదలతో
2.	శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన సర్వే నెం. 35లో 2-50 సెంట్లు గల చేపల చెరువు బహిరంగ వేలం	రూ.50,000/-	అప్పగించిన తేది నుండి 3 సం॥ముల వరకు 2వ సం॥ము. హెచ్చుపాటపై 10% పెంపుదలతో

సంప్రదించ వలసిన ఫోన్ నెం. 9290550872, 9704197952

సర్పవరం, 05-03-2024. చైర్మన్ మరియు సభ్యులు కార్యనిర్వాహణాధికారి గ్రేడ్-1

ఎన్నికల ప్రక్రియపై అవగాహన అవసరం

- ఈఆర్వో, కమిషనర్ వెంకటరావు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఈఆర్వో వెంకటరావు

కాకినాడ: ఎన్నికల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలకు సంపూర్ణ అవగాహన అవసరమని నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ జె.వెంకటరావు పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియపై ఈఆర్వో బుధవారం సమావేశమై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఆయన సమావేశానికి హాజరైన ప్రతినిధులకు వివరించారు. అలాగే ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలను ఎలా సమర్పించాలి? నామినేషన్ దాఖలు చేసే సమయంలో తాజాగా విడుదలైన మార్గదర్శకాలను వివరించారు. సువిధ యాప్, పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని తెలియజేశారు. 80 ఏళ్ల దాటిన వృద్ధులు, పోలింగ్ బూత్‌కు రానివారిని, 40 శాతం వైకల్యంతో బాధపడేవారిని గుర్తించి బీఎల్‌వోల ద్వారా నివేదిక సిద్ధం చేశామన్నారు. వీరందరి ఇళ్ల వద్దకు వెళ్లి హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓట్లు వేయించే విధానాన్ని నాయకులకు తెలియజేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు తోడ్పాటు అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. సందర్భంగా హాజరైన నాయకుల సందేహాలను ఈఆర్వో నివృత్తి చేశారు. అలాగే ఈవీఎంల పనితీరుపై కూడా వీరందరికీ ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. సమావేశంలో బెజవాడ బాబి (వైఎస్సార్ సీపీ), గట్టి సత్యనారాయణ (బీజేపీ), మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ (టీడీపీ), ఏఈ ఆర్వోలు సీతాపతిరావు, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

9న పీవో, ఏపీవోలకు శిక్షణ

ఈవీఎంల వినియోగం, పనితీరుపై 9వ తేదీన పీఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనున్నట్టు నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఈ అంశంపై నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉండే సుమారు 550 మంది పీవో, ఏపీవోలకు ఈ శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ జరిగే విధానం, ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఆయన సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఏడుగురు మాస్టర్ ట్రైనర్లతో పాటు, ఏఈ ఆర్వోలు గుంటూరు శేఖర్, హరిదాసు, సీతాపతిరావు, నాగశాస్త్రులు, జాన్‌బాబు, సెక్టార్ అధికారులు హాజరయ్యారు.

దంత వైద్యుల దినోత్సవం

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సం బుధవారం నిర్వహించారు. కాకినాడలోని ప్రముఖ దంత వైద్యులు అద్దాల సత్యనారాయణ, సువర్ణరాజులను ట్రస్ట్ చైర్మన్ రత్నప్రసాద్, రాఘవరావు, కుమార్ యాదవ్, తదితరులు సత్కరించారు.

కృత్రిమ దంతాల పంపిణీ

బోట్‌క్లబ్: ఇండియన్ రెడ్ క్రాస్ వృద్ధుల ఆశ్రమంలో అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం నిర్వహించారు. బుధవారం ఆశ్రమంలోని వృద్ధులకు ఉచితంగా కృత్రిమ దంతాలలను అమర్చారు. కాకినాడ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులు అద్దాల సత్యనారాయణ, ప్రతిభ, నాగేంద్ర, కృష్ణంరాజులను ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. సొసైటీ చైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వర రావు, వీరభద్రరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, ఆశ్రమంలోని పెద్దలు పాల్గొన్నారు.